తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, ఫిబ్రవరి 14, 2026 | సంపుటి-2 సంచిక-56 పేజీలు-10

The Largest Readers Local Digital Daily



## ముందే చెప్పాం సాధించి చూపించాం

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఇది మా కానుక

- పన్నెండేళ్ల అభివృద్ధిని ప్రజలు స్వాగతించారు
- ప్రజల అభిమానానికి ఋణపడి ఉంటా
- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు.. వారికి నా పాదాభివందనం
- బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

3




# బల్దియా పీఠాలు సగం సగం!

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలో 19 మున్నిపాలిటీలలో ఆరు కాంగ్రెస్, ఆరు బీఆర్ఎస్ గెలుపొందగా ఏడు స్థానాల్లో మ్యాజిక్ ఫిగర్ లేనందున హంగ్ ఏర్పడింది. సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగగా, సిద్దిపేటలో బీఆర్ఎస్ అధిక స్థానాలు గెలుపొందింది. మెదక్ జిల్లాలో రెండింటిని కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలుపొందగా, మరో రెండింటిలో హంగ్ ఏర్పడింది. దీంతో ఉమ్మడి జిల్లాలో ఏడు స్థానాల్లో హంగ్ ఏర్పడింది. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్, ఆందోల్-జోగిపేట, సంగారెడ్డి, సదాశివపేట, మెదక్ జిల్లాలోని రామాయంపేట, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మున్సిపాలిటీలు ఉన్నాయి. అలాగే బీఆర్ఎస్ గెలుపొందిన ఆరు స్థానాల్లో సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, గుమ్మడిదల, మెదక్ జిల్లాలోని తూప్రాన్, సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, చేర్యాల, దుబ్బాక స్థానాలు ఉన్నాయి. కాగా సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని జహీరాబాద్, కోహీర్, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, మెదక్, నర్సాపూర్ మున్సిపాలిటీలలో హంగ్ ఏర్పడింది. ఈ స్థానాల్లో స్వతంత్రులు కీలకంగా మారారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు స్వతంత్రులను క్యాంపు రాజకీయాలకు తరలించేందుకు ప్రయత్నించారు. ఇస్నాపూర్ లో స్వతంత్రులు కీలకంగా మారడంతో కౌంటింగ్ కేంద్రం నుండే వారిని తరలించేందకు ఇరుపార్టీలు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈనెల 16న జరిగే చైర్మన్ ఎంపిక వరకు ఏడు స్థానాల్లోని కౌన్సిలర్లను రహస్య శిబిరాలకు తరలించారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపాలిలకు ఫలితాలు
- ఆరు కాంగ్రెస్, మరో ఆరు బీఆర్ఎస్ కైవసం
- మ్యాజిక్ ఫిగర్ లేక ఏడు స్థానాల్లో హంగ్
- కీలకం కానున్న స్వతంత్రులు
- రహస్య శిబిరాలకు తరలించడానికి పార్టీల యత్నాలు
- ఇస్నాపూర్‌లో ఉద్రిక్త పరిస్థితి...పోలీసుల లాఠీచార్జి



### పటాన్‌చెరు గడ్డ బీఆర్ఎస్ అడ్డా

- ఎన్ని కుట్రలు చేసినా గెలిచి చూపించాం
- అన్ని మున్సిపాలిటీలను క్లీన్‌స్వీప్ చేసి హరీష్ అన్న కు గిఫ్ట్‌గా ఇచ్చాం
- నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

### ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపాలిటీల వివరాలు

| మున్సిపాలిటీ | వార్డులు | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | ఎంఐఎం | ఇతరులు |
|---|---|---|---|---|---|---|
| సంగారెడ్డి | 38 | 22 | 10 | 2 | 1 | 3 |
| సదాశివపేట | 26 | 16 | 8 | 1 | | 1 |
| జహీరాబాద్ | 37 | 14 | 15 | 3 | 2 | 3 |
| నారాయణఖేడ్ | 15 | 11 | 3 | 1 | | |
| ఆందోల్-జోగిపేట | 20 | 16 | 3 | | | 1 |
| కోహీర్ | 16 | 8 | 5 | 1 | 1 | 1 |
| ఇంద్రేశం | 18 | 6 | 9 | 2 | | 1 |
| గడ్డపోతారం | 18 | 3 | 14 | | | 1 |
| ఇస్నాపూర్ | 26 | 10 | 12 | | | 4 |
| జిన్నారం | 20 | 6 | 8 | 4 | | 2 |
| గుమ్మడిదల | 22 | 4 | 15 | 2 | | 1 |
| మెదక్ | 32 | 14 | 15 | 2 | | 1 |
| రామాయంపేట | 12 | 8 | 3 | 1 | | |
| నర్సాపూర్ | 15 | 6 | 5 | 4 | | |
| తూప్రాన్ | 16 | 4 | 9 | 3 | | |
| గజ్వేల్ | 20 | 7 | 11 | 1 | | 1 |
| హుస్నాబాద్ | 20 | 16 | 4 | | | |
| దుబ్బాక | 20 | 4 | 11 | 2 | | 2 |
| చేర్యాల | 12 | 5 | 7 | | | |

## సిరి పత్రిక ముందే చెప్పింది నిజమైంది!

రామాయంపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో..



లోపలి పేజీల్లో





# ఫలితాలు రిలీజ్

- మెదక్ ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపాల్టీ లకు
- 8 మున్సిపాల్టీల్లో గులాబీదే ..మెజారిటీ
- 7 మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ దే పై చేయి
- 4 చోట్ల హాంగ్
- మెదక్ లో 2 గెలిచిన...బీజేపీ కీలకం
- ఇస్నాపూర్ లో 4 గురు స్వతంత్ర అభ్యర్థులు కీలకం
- జహీరాబాద్ లో బీజేపీ. స్వతంత్రులు కీలకం
- నర్సాపూర్ లో బీజేపీ 4 సీట్ల కైవసం
- మంత్రుల ఇలాకాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్. ఆందోళ్ జోగిపేట
- హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం
- 4 చోట్ల హాంగ్

**మెదక్ ప్రతినిధి,పిబ్రవరి 13 (సిరి న్యూస్) ఉమ్మడి మెదక్ జిల్లాలో 19 మున్సిపాల్టీలకు గాను.. కాంగ్రెస్, పార్టీ 7 మున్సిపాల్టీల్లో స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది. ఇద్దరు మంత్రుల నియోజక వర్గాలు..ఆందోల్-జోగిపేట. హుస్నాబాద్ లో...దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ లు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాల్లో బారి మెజారిటీ స్థానాలు సాధించి కాంగ్రెస్ పార్టీ విజయ బావుట ను ఎగరవేసింది. సంగారెడ్డి, సదా శివంపేట, అందోల్ జోగిపేట, నారాయణ ఖేడ్, రామాయంపేట, హుస్నాబాద్, కోహిర్ మున్సిపాలిటీ లను స్వాధీనం చేసుకునే విధంగా ఫలితాలు వెలువడ్డాయి. బి ఆర్ ఎస్ పార్టీ కి 8 మున్సిపాల్టీల్లో స్పష్టమైన ఆధిక్యం కనబరి చింది. తూప్రాన్,జిన్నారం,చేర్యాల,గుమ్మడిదల, ఇంద్రేశం, గడ్డిపోతారం,దుబ్బాక,గజ్వేల్ మున్సిపాల్టీల్లో బి ఆర్ ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది.**

## మెదక్, నర్సాపూర్, జహీరాబాద్, ఇస్నాపూర్‌లో హాంగ్

జహిరాబాద్, మెదక్, ఇస్నాపూర్, నర్సాపూర్ మున్సిపాల్టీలో లో హంగ్ ఏర్పడింది. ఇక్కడ బీజేపీ కీలకంగా మారింది. మెదక్ లో 32 వార్డు లు ఉండగా బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 14, బీజేపీ 2, బీ ఎస్ పీ 1 గెలుపొందగా, బీజేపీ 2 గెలిచి కీలకంగా మారాయి. జహీరాబాద్ లో 37 వార్డులు ఉండగా 15 బీఆర్ఎస్, 14 కాంగ్రెస్, 3 బీజేపీ, 2 ఎం ఐ ఎం, 3 స్వసంత్ర అభ్యర్థులు గెలిచారు. ఇస్నాపూర్ లో స్వసంత్ర అభ్యర్థులు గెలవడం తో కీలకంగా మారారు. ఇస్నాపూర్ లో 12 బీఆర్ఎస్, 10 కాంగ్రెస్ గెలిచినప్పటికి 4 (స్వతంత్ర) గెలవ డంతో వారే కీలకంగా మారారు. బీఆర్ఎస్ పార్టీకి తూప్రాన్, జిన్నారం, చేర్యాల, గుమ్మడి దల, ఇంద్రేశం, గడ్డిపోతారం, దుబ్బాక, గజ్వేల్ లో బీఆర్ఎస్ కే దక్కనున్నాయి. గడ్డపోతారంలో 18 వార్డులకు బిఆర్ఎస్ 14, కాంగ్రెస్ 3, ఇండిపెంటెండ్ 1 గెలుపొందాయి. గుమ్మడిదలలో 22 వార్డులకు బిఆర్ఎస్ 15, కాంగ్రెస్ 4, బిజెపి 2, ఇండిపెండెట్ 1 గెలుపు సాధించాయి. ఇంద్రేశంలో 18 వార్డులకు బిఆర్ఎస్ 9, కాంగ్రెస్ 6.బిజిపి2 ఇండిపెండెంట్ 1 గెలిచారు. ఇస్నాపూర్ లో 26 వార్డులకు బిఆర్ఎస్ 12, కాంగ్రెస్ 10, స్వత్రంతులు 4 గెలిచారు. జిన్నారంలో 20 వార్డులకు బిఆర్ఎస్ 7, కాంగ్రెస్ 6, బిజెపి 4, ఇండిపెండెంట్ లు 3 గెలిచారు. సంగారెడ్డి లో 38 వార్డులకు కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 10, బీజేపీ 02, ఎం ఐ ఎం 01, స్వతంత్ర 03 గెలిచాయి. సదాశివపేటలో 26 వార్డులకు కాంగ్రెస్ 16 బిఆర్ఎస్ 8, బిజెపి 1 ఇండిపెండెట్ 1 గెలిచారు. ఆందోలులో 20 వార్డులకు కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 3, బిజెపి 1 గెలిచారు. జహిరాబాద్ లో 37 వార్డులకు బిఆర్ఎస్ 15, కాంగ్రెస్ 14, బిజెపి 3, ఎం ఐఎం 2, ఇండిపెండెంట్ 1 గెలిచాయి. కోహీర్ లో 16 స్థానాలకు 8, బిఆర్ఎస్ 5, ఇతరులు 3 గెలిచారు. నారాయణఖేడ్ లో 15 స్థానాలకు కాంగ్రెస్ 11, బిఆర్ఎస్ 3, బిజెపి 1 గెలిచాయి. మెదక్ లో 32 వార్డులకు బిఆర్ఎస్ 15, కాంగ్రెస్ 14, బిజెపి 2, బిఎస్పి 1 గెలుపొందాయి. నర్సాపూర్ 15 స్థానాలకు కాంగ్రెస్ 6, బిఆర్ఎస్ 5, బిజెపి 4 గెలిచాయి. తూప్రాన్ లో 16 స్థానాలకు బిఆర్ఎస్ 9, కాంగ్రెస్ 4, బిజెపి 3 గెలిచారు. రామాయంపేటలో 12 వార్డులకు, కాంగ్రెస్ 8, బిఆర్ఎస్ 3, బిజెపి 1 గెలుపొందాయి. హుస్నాబాద్ లో 20 స్థానాలకు కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 4 గెలిచారు. గజ్వేల్ లో 20 స్థానాలకు బీఆర్ఎస్ 11, కాంగ్రెస్ 07, బీజేపీ 01, స్వతంత్ర 01 గెలిచారు. చేర్యాల లో 12 స్థానాలకు బిఆర్ఎస్ 7, కాంగ్రెస్ 5 గెలిచారు. దుబ్బాకలో 20 వార్డులకు బిఆర్ఎస్ 11, కాంగ్రెస్ 4, బిజెపి2, ఫార్వర్డ్ బ్లాక్ 1, ఇండిపెండెంట్ 1 గెలిచాయి.

### మెదక్ లో గెలుపొందిన విజేతలు వీరే

1 వ వార్డు లో చెప్యాల రాజవ్వ (బీఆర్ఎస్),02వ వార్డు లో ఎరుకల నర్సింలు (కాంగ్రెస్),03వవార్డు లో కోటాల లలితమ్మ (బీఆర్ఎస్),4వ వార్డు లో ధర్మశెట్టి స్వరూప (బీఆర్ఎస్),05 వ వార్డు లో మామిళ్ల ఆంజనేయులు (బీఆర్ఎస్),06వ వార్డులో కొడకంటి హరిత (కాంగ్రెస్),07వ వార్డులో శంసున్నీసాబేగం (కాంగ్రెస్),08వ వార్డు లో మాయా గంగామణి (బీఆర్ఎస్),09వ వార్డులో జుబేర్ (బీఆర్ఎస్),10వ వార్డులో చింతల లక్ష్మీ స్వరాగిణి (కాంగ్రెస్),11వ వార్డులో నస్రీన్ బేగం (కాంగ్రెస్),12వ వార్డులో అనీస్ ఫాతిమా (బీఆర్ఎస్),13వ వార్డులో చెదల్ సంధ్య (బీఆర్ఎస్),14వ వార్డులో దొంతి లక్ష్మి (కాంగ్రెస్),15వ వార్డులో దొంతి నరేష్ గౌడ్ (కాంగ్రెస్),16వ వార్డులో అవారి రాజ శేఖర్ (బీఆర్ఎస్),17వ వార్డులో బుజ్జరంపేట అరుణ (బీఎస్పీ)18వ వార్డులో వార్డులో పాత శశాంక్ (కాంగ్రెస్),19వ వార్డులో గంటా సంపత్ (కాంగ్రెస్),20వ వార్డులో మన్సూర్ అహమ్మద్,21వ వార్డులో పబ్బ రాజామణి,(బీజేపీ) 22వ వార్డులో మహ్మద్ గౌస్ (బీఆర్ఎస్),23పూసల శృతి(బీఆర్ఎస్) 24వ వార్డులో కనుగు రాధిక (కాంగ్రెస్),25వ సోహెల్ (బిఆర్ఎస్) 26వ వార్డులో మ్యాదరి దీపక్ కుమార్ (బీఆర్ఎస్),27వ వ వార్డులో అస్తర్లపల్లె రాణి (బీఆర్ఎస్),28బోడికే అఖిల (బీజేపి)29 వబట్టి ఉదయ కుమార్ (బీఆర్ఎస్),20 అరుణార్తి వెంకట రమణ (కాంగ్రెస్),31తొడుపు నూరి శివ రామ కృష్ణ (కాంగ్రెస్),32 గోదల మానస (కాంగ్రెస్),ఏకగ్రీవం ఎన్నికయ్యారు. బిఎస్పి అభ్యర్థి ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.





# ముందే చెప్పాం.. సాధించి చూపించాం..

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఇది మా కానుక

- పన్నెండేళ్ల అభివృద్ధిని ప్రజలు స్వాగతించారు
- ప్రజల అభిమానానికి ఋణపడి ఉంటా
- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు.. వారికి నా పాదాభివందనం
- బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 13, (సిరి న్యూస్):** గత 12 సంవత్సరాలుగా పటాన్ చెరు నియోజక వర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని, ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజక వర్గంలోని ఐదు మున్సిపాలిటీ లైన గడ్డ పోతారం, గుమ్మడిదల, జిన్నారం, ఇంద్రేశం, ఇస్నాపూర్, మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజక వర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పు తో గట్టి గుణపాఠం చెప్పారని తెలిపారు. గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వ హించామని, నేటి ఫలితాలతో ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైం దన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యక ర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియో జకవర్గానికి ఒరిగిందేమీ లేదని, తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు. తమను నమ్మి ఓటేసి ఘన విజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలి టీల ప్రజానీకానికి, కృషి చేసిన కార్యకర్తలకు ఋణ పడి ఉంటామని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమా లను శరవేగంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

# పటాన్‌చెరు గడ్డ బీఆర్ఎస్ అడ్డా

- ఎన్ని కుట్రలు చేసినా పటాన్‌చెరులో గెలిచి చూపించాం
- అన్ని మున్సిపాలిటీలను క్లీన్‌స్వీప్ చేసి హరీష్ అన్న కు గిఫ్ట్‌గా ఇచ్చాం
- నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రాపురం(సిరి న్యూస్ 12):** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చుపించి, పటాన్‌చెరు గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని బీఆర్ ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ఫలితాల అనంతరం రామచంద్రాపురంలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పటాన్‌చెరులోని మొత్తం మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరవేశామని, గాడ్ ఫాదర్ హరీశ్ రావు తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవే ర్చానని చెప్పారు. అధికార కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని కూని చేసి అధికారులు, పోలీసుల సహకారంతో మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని చూసిందని ఆరోపిం చారు. రజాకార్ల పాలనను గుర్తు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం అరచకాలు చేసిందని కాని ప్రజలు కాంగ్రెస్ కు ఓటుతో జవాబిచ్చారని పేర్కొన్నారు.

పటాన్‌చెరు బీఆర్ఎస్‌కు అడ్డా అని మరోసారి నిరూపించామని, అన్ని మున్సిపాలిటీలు క్లీన్‌స్వీప్ చేసి హరీష్ అన్న కు గాఫ్ట్‌గా ఇచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్‌దే గెలుపని మరోసారి నిరూపించామని భవిష్యత్‌లో కూడా ఆదే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు పోలీసుల సహకారంతో ఇష్టానుసారం డబ్బులు పంచినా, బీఆర్ఎస్‌ను ఓడించలేక పోయారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# పేట మున్సిపల్ చైర్మన్‌గా గజవాడ లావణ్య నాగరాజు గుప్తా

- కౌన్సిలర్లుగా భార్యాభర్తలు గెలుపు
- ఈ నెల 16న ఎన్నిక






**రామాయంపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్)** :రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు.12 వార్డులకు గాను ఎనిమిది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది.మూడు చోట్ల బిఆర్ఎస్ గెలువగా, ఒక స్థానాన్ని బిజెపి తన ఖాతాలో వేసుకుంది. స్థానిక రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్తా, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అన్నీ తానై వ్యవహరించి పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ విజయపథంలో నడిపించిన నాయకుడిగా నిలిచారు. ఎన్నికల ప్రచారంలో గజవాడ నాగరాజు ప్రతి వార్డులో తిరుగుతూ ప్రజల సమస్యలను వినిపించుకుని, అభివృద్ధి హామీలను వివరించారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి తమ లక్ష్యమని ప్రకటించారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో విజయం సాధించడంతో మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. అన్నా అంటే నేనున్న అనే వ్యక్తిగా నాగరాజుకు పేరు౦ది. రాజు సేటుగా అందరికీ సుపరిచితుడైన గజవాడ నాగరాజుకు అధికార పార్టీ తోడు కావడం కాంగ్రెస్కు కలిసి వచ్చిన అంశంగా పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీకి పట్టం కట్టిన ప్రజలు అభివృద్ధి పట్ల తమ ఆశలు వ్యక్తం చేశారు. గతంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ పారదర్శక పాలన అందించాలని కొత్త పాలకవర్గానికి సూచించారు. ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాలుస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు నుండి కౌన్సిలర్ గా ఎన్నికైన గజవాడ నాగరాజు గుప్తా మాట్లాడుతూ, “ఇది నా విజయం కాదు, రామాయంపేట ప్రజల విజయం. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తాం” ఎమ్మెల్యే రోహిత్ రావ్ మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ,మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించారనీ చెప్పవచ్చు. ఈ ఎన్నికల ఫలితం భవిష్యత్తు రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






## విజయం సాధించిన వివిధ పార్టీ అభ్యర్థులు..

- 1వ వార్డు ..గజవాడ లావణ్య నాగరాజు గుప్తా (కాంగ్రెస్)
- 2వ వార్డు.. కొక్కు ప్రవీణ్ కుమార్ (బిఆర్ఎస్)
- 3వ వార్డు ...గుగులోతు రవి. కాంగ్రెస్
- 4వ వార్డు.. బైరం స్వప్న కుమార్ .కాంగ్రెస్
- 5వ వార్డు... చౌదరి చరిత, బిఆర్ఎస్
- 6వ వార్డు ...పుట్టి సందీప్, కాంగ్రెస్
- 7వ వార్డు ...గజవాడ నాగరాజు, కాంగ్రెస్
- 8వ వార్డు... జంగంపల్లి శంకర్ గౌడ్, బిజెపి
- 9వ వార్డు ...దేవుని రంజిత్, కాంగ్రెస్
- 10 వ వార్డు... మద్దెల మాధవి రమేష్,బిఆర్ఎస్
- 11వ వార్డు ...డాకి శ్యామల స్వామి ,కాంగ్రెస్
- 12వ వార్డు ...పోచమ్మల నవనీత గణేష్ ,కాంగ్రెస్
- పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.

# సిరి పత్రిక ముందే చెప్పింది నిజమైంది!








## రామాయంపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో..

రామాయంపేట, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) ః రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఫలితాలు సిరి పత్రిక ముందుగానే వెలువరించిన అంచనాలను నిజం చేశాయి. ప్రచార దశలోనే కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం ఉంటుందని విశ్లేషించిన మా కథనం, ఫలితాల రూపంలో సాక్షాత్కారమైంది. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచే కాంగ్రెస్ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శిస్తూ చివరకు ఘన విజయాన్ని నమోదు చేశారు. మొత్తం 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) 3 వార్డులు, బీజేపీ ఒక వార్డు దక్కించుకున్నాయి. దీంతో ఎలాంటి అనిశ్చితి లేకుండా మున్సిపల్ పీఠం కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. మెజారిటీ మేజిక్ ఫిగర్‌ను దాటడం ద్వారా చైర్మన్ పదవిపై సందేహాలకు తెరపడింది. రామాయంపేట మున్సిపల్ చైర్మన్‌గా గజవాడ నాగరాజు ఎంపిక ఖరారైంది. ఆయనకు పట్టణ అభివృద్ధిపై ఉన్న ప్రణాళికలు, ప్రజలతో ఉన్న అనుబంధం ఈ విజయానికి దోహదపడ్డాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల్లో భార్యాభర్తలు ఇద్దరూ ఘన విజయం సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఇది స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది. ప్రచార సమయంలో ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇచ్చిన హామీలు ప్రజల్లో విశ్వాసం కలిగించినట్లు ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకురావడంతో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎన్నికల ముందు రామాయంపేట మున్సిపల్ పీఠంపై అనేక ఊహాగానాలు వినిపించాయి. హంగ్ పరిస్థితి ఏర్పడుతుందన్న అంచనాలు, టీఆర్ఎస్‌కు మెజారిటీ వచ్చే అవకాశాలపై ప్రచారం, కాంగ్రెస్ గెలుపు సాధిస్తుందన్న విశ్లేషణలు——ఇలా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కానీ చివరకు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఈ ఫలితాలు ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా లేరనే సంకేతాన్ని ఇస్తున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# నర్సాపూర్ హంగ్ ఎవరు కింగ్!



- చైర్మెన్ సీటు నీదా నాదా సై
- నర్సాపూర్ లో హంగ్ ఎవరు కింగ్
- మూడు పార్టీలు విశ్వ ప్రయత్నాలు
- బల్దియా సీటు ఏ పార్టీ దక్కుతుంది

**నర్సాపూర్ ఫిబ్రవరి 13 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి ల మధ్య పోటీ ఉంటదని అందరు అనుకున్నారు కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో దూసుకు వచ్చింది నర్సాపూర్ మున్సిపల్ లో మొత్తం 15 వార్డులు ఉండగా ఆరు స్థానాలను కాంగ్రెస్, ఐదు స్థానాలను బీఆర్ఎస్ నాలుగు స్థానాలను బిజెపి కైవసం చేసుకున్నాయి

1వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఆరుట్ల సంగీత పై కాంగ్రెస్ అభ్యర్థి నరసమ్మ 252 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2 వ వార్డులో బిజెపి అభ్యర్థి ఎర్రగొల్ల లలితపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంతారం సుధీర్ గౌడ్ 213 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 3 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పిల్లి కళ్యాణి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్రీన్ 585 ఓట్లతో గెలుపొందారు. 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జింకల శ్రావణి పై బిజెపి పార్టీ అభ్యర్థి ఎర్రగొల్ల రాజమణి 198 ఓట్లతో గెలుపొందారు. 5వ వార్డులో బిజెపి అభ్యర్థి సంఘసాని మంజులపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచునూరి లక్ష్మి 202లో ఓట్లతో గెలుపొందారు. 6 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నయీముద్దీన్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జరీనా బేగం 62 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మత్ అలీపై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ మోయినుద్దీన్ 17 ఓట్ల తేడాతో గెలుపొందారు. 8 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుర్గాప్ప గారి సత్యనారాయణ గౌడ్ బిజెపి పార్టీ అభ్యర్థి చింతకుంట శ్రీకాంత్ 105 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్త పై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒంటెద్దు సునీత 168 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 10 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి క్రాంతి కిరణ్ పై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కండెల రాజు 74 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 11 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తొంట వినయ్ పై బిజెపి అభ్యర్థి నిరంజన్ దాస్ 56 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మి పై బీఆర్ఎస్ అభ్యర్థి సమీనా బేగం 148 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గాప్ప గారి అనసూయ పై బీజేపీ అభ్యర్థి బుచ్చేష్‌యాదవ్ 182 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తంగేడి పల్లి సరిత పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుర్గాప్ప గారి సరళ 156 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 15 వార్డులో సమాన ఓట్లు రావడంతో టాస్ పద్ధతిలో ఎన్నుకోవడం జరిగింది

### 15 వార్డులో టాస్ తో వరించిన విజయం

15 వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పంబాల లలితకు 253 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బంకమళ్ళ జ్యోతి కి 253 ఓట్లు వచ్చాయి. ఇద్దరికి సమానమైన ఓట్లు రావడంతో అధికారులు తిరిగి మళ్ళీ లెక్కించినప్పటికీ ఇద్దరికీ సమానమైన ఓట్లు వచ్చాయి. అభ్యర్థుల అంగీకారం మేరకు అధికారులు టాస్ వేయడంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పంబాల లలితకు విజయం వరించింది.

### అత్యధిక మెజార్టీ 585 ఓట్లు

3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అఫ్రిన్ కు అత్యధికంగా 585 ఓట్ల మెజార్టీ రావడం నర్సాపూర్ లో చర్చనీయాంశంగా మారింది.

### చైర్మన్ సీటు కోసం పార్టీలు విశ్వ ప్రయత్నాలు

నర్సాపూర్ పట్టణంలో 15 వార్డులు ఉండగా ఏ పార్టీకి కూడా సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో ఆయా పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆరు సీట్లు బీఆర్ఎస్ ప ఐదు సీట్లు, బిజెపి నాలుగు సీట్లు రావడంతో బల్దియా సీట్ కోసం ఏ పార్టీకి కూడా సరైన మెజారిటీ రాలేదు. చైర్మన్ సీటు దక్కాలంటే 8 సీట్లు ఉండాలి ఏ పార్టీకి సరైన సీట్లు లేవు చైర్మన్ పదవి కోసం ఆశిస్తున్న పార్టీల నాయకులకు ఆశలు చెలరేగాయి వివిధ పార్టీలు ఫోన్లు చేసి భేరసారాలు చేసుకుంటున్నారు చైర్మన్ సీట్ కోసం నర్సాపూర్ సీనియర్ నాయకులు తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రావుల రాజిరెడ్డిలు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎవరి ఎత్తుగడలు వారు వేసుకుంటున్నారు చివరికి చైర్మన్ సీటు ఎవరిని వరిస్తుందో సోమవారం దాకా వేచి చూడాల్సిందే.







# ఒంటరి పోరులో విజయ ధీరుడు

- వార్డు అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం
- 13వ వార్డు కౌన్సిలర్ మూడుచింతల నరేందర్ రెడ్డి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్‌గా మూడు చింతల నరేందర్ రెడ్డి ఘన విజయం సాధించారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలలో 13వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగిన ఆయన ఒంటరి పోరులో తన రాజకీయ ప్రావీణ్యాన్ని చాటుకుని తన అనుచరుల సహాయంతో విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా వార్డులో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటి నుంచి నరేందర్ రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకున్నారు. వార్డులోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ప్రజలకు అందించిన సేవలు, అత్యవసర సమయాల్లో అందించిన సహాయ సహకారాలు ఆయనకు ఎన్నికల సమయంలో ఓట్ల రూపంలో ప్రజలు అందించారు. ప్రచారంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, కాలువల నిర్మాణం వంటి అంశాలను ప్రధాన అజెండాగా ముందుకు తీసుకువచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు అన్ని వర్గాల ప్రజల మద్దతు ఆయనకు లభించినట్లు ఆయన అనుచరులు తెలిపారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం నరేందర్ రెడ్డి విజయం ఖరారవడంతో అనుచరులు సంబరాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చుతూ, మిఠాయిలు పంచుతూ విజయాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం నాది కాదు 13వ వార్డు ప్రజలది. వారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయన విజయాన్ని అభినందించారు.



# తల్లి కోసం తనయుడి ఆరాటం

- గెలుపుతో అమ్మకు బహుమానం
- చివరి నిమిషంలో అభ్యర్థి ఖరారు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** తల్లి కోసం ఓ తల్లిని ఆరాటం ఫలితమే విజయ బహుట ఎగురవేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ లోకి 15 వార్డు ఓసి మహిళా రిజర్వేషన్ కావడంతో బి ఆర్ ఎస్ పార్టీ తరపున యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తన తల్లి ప్రమీల పార్టీ తరపున రంగంలో నిలబెట్టారు. వార్డుతో ఎలాంటి సత్సబంధాలు లేనప్పటికీ అక్కడి కార్యకర్తలు, అనుచరులు, అభిమానుల సహాయ సహకారాలు తీసుకొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ఓటు వేసి గెలిపించాలని రాత్రి పగలు వారం రోజుల పాటు ప్రచారాన్ని నిర్వహించి తన తల్లికి ఇచ్చిన మాట ప్రకారం విజయంతో బహుమతి అందించాడు.



# ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**పాపన్నపేట, ఫిబ్రవరి, 13 (సిరి న్యూస్):** భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

- బీఆర్ఎస్ నుండి 9 మంది కౌన్సిలర్స్ అభ్యర్థులు గెలుపు
- బిజెపి పార్టీ నుండి ముగ్గురు కౌన్సిలర్స్ అభ్యర్థులు గెలుపు
- కాంగ్రెస్ పార్టీ నుండి నలుగురు కౌన్సిలర్స్ అభ్యర్థులు గెలుపు





**తూప్రాన్ ఫిబ్రవరి 13 సిరి న్యూస్:** 3వ వార్డులో బిఆర్ఎస్ ఇండిపెండెంట్ అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో తాస్ వేయడంతో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సత్య లింగం గెలుపొందారు.. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో జరిగిన ఎలక్షన్లలో గెలుపొందిన అభ్యర్థులు వీరే 1)వ వార్డు బొంది రజిని రవీందర్ గౌడ్ బి ఆర్ ఎస్ గెలుపు 2)వ వార్డు చంద అశోక్ బిజెపి గెలుపు 3)వ వార్డు సత్య లింగం బిఆర్ఎస్ గెలుపు 4)వ వార్డు జైపాల్ రాథోడ్ బిఆర్ఎస్ గెలుపు 5)వ వార్డు చెలిమిల ప్రియాంక బి ఆర్ఎస్ గెలుపు 6)వ వార్డు కొక్కొండ సమతా కాశిరెడ్డి బిఆర్ఎస్ గెలుపు 7)వ వార్డు మన్నే స్వామి బిజెపి గెలుపు 8)వ వార్డు బొడ్డు రాధా శ్రీనివాస్ బిఆర్ఎస్ గెలుపు 9)వ వార్డు ఐలేష్ యాదవ్ బిఆర్ఎస్ గెలుపు 10)వ వార్డు ముని రాతి లక్ష్మి మల్లేష్ బిఆర్ఎస్ గెలుపు 11)వ వార్డు బొల్లెం సత్యనారాయణ బిజెపి గెలుపు 12)వ వార్డు రాముని గారి స్వప్న నాగరాజు కాంగ్రెస్ గెలుపు 13)వ వార్డు చెలిమెల రాములు బి ఆర్ ఎస్ గెలుపు



14)వ వార్డు దుర్గం సబిత నాగేష్ కాంగ్రెస్ గెలుపు 15)వ వార్డు కొడపాక అన్నపూర్ణ నారాయణ గుప్త కాంగ్రెస్ గెలుపు 16)వ వార్డు బొడ్డు జోష్నా వేణు కాంగ్రెస్ గెలుపు

# ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

- అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ వెల్లి సంగమేశ్వర్



**కొల్చారం ఫిబ్రవరి 13 (సిరి న్యూస్):** కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని సర్పంచ్ వెల్లి సంగమేశ్వర్ తెలిపారు శుక్రవారం కొల్చారం మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దారిది తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య గంగరాజు మధు మల్లేశం రాము తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**శివంపేట్ ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. డీఈవోగా రోహిత్, ఎంఈఓ గా ఇన్షా, ప్రధానోపాధ్యాయులుగా సమీరా మరియు వివిధ ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ బుచ్చానాయక్, ప్రధానోపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులు ఇందుమతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుబ్బారెడ్డి,రాజేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్



**మెదక్ ఫిబ్రవరి,13(సిరిన్యూస్):** మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్ ,ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# ఏడుపాయల స్థల పురాణం



**పాపన్నపేట, ఫిబ్రవరి, 13 (సిరి న్యూస్) :** గోదావరి ఉపనదుల్లో ఒకటే నటువంటి మంజీరా తీరంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ ఆలయం. మంజీరా నది ఇక్కడ ఏడుపాయలుగా చీలిపోయి ఆ తర్వాత ఒక్కటిగా కలిసిపోతుంది. ఈ ఏడు పాయలను అత్రి, వశిష్ట, కాశ్యప, విశ్వామిత్ర, జమదగ్ని, గౌతమి, భారద్వాజ, అనే సప్త ఋషులు ప్రతికగా చెప్తారు. ఈ ఏడుపాయల మధ్య స్థల ప్రదేశంలోని ఓ గృహాలు దుర్గాదేవి దర్శనమిస్తుంది. ఈ క్షేత్రంలో అరణ్య ప్రదేశంలో వెలిసినందున ఇక్కడ అమ్మవారుని వనదుర్గాదేవిగా భక్తులు భావిస్తుంటారు. ఏడుపాయల జాతర ఘనంగా నిర్వహిస్తారు. తెలంగాణ జాతర్లకు అవినాభావ సంబంధం ఉంది. ఈ జాతర తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. శ్రీ వేద వ్యాస, వశిష్ట, వాల్మీకి, శౌనిక, బృందాది మహర్షులు నివాస యోగమైన నైమి శారణ్యం పోలిన గొప్ప దండ కారణ్యం ద్వాపరయుగంలో అర్జునుడి మనుమడు అభిమన్య కుమారుడు అయిన పరీక్షిత్తు అక్కడికి వెళ్ళగా, తపోధ్యానంలో నిమగ్నమైన ఒక ముని కనబడ్డాడు, పరీక్షిత్ రాజు కోపం వచ్చి అక్కడే ఉన్న దాహం తీర్చు కోమని ముని కోరగా కఠోర తపస్సులో ఉన్నముని గమనించలేదు, పరీక్షిత్తు మహారాజు ముని మెడలో పాము వేసి తన రాజ్యానికి తిరిగి వెళ్లిపోయినాడు. కొంతసేపటికి కళ్ళు తెరిచిన ముని తన మెడలో చనిపోయిన పామును గమనించి, ఆ తుంటరి పని చేసిన వారు పాముకాటుతో మరణిస్తారని శపించినాడు. ఆ శాపం వల్ల పరీక్షిత్తు మహారాజు పాము కాటుతోని మరణించాడు.

అనంతరం కాలంలో పరీక్షిత్తు మహారాజు కుమారుడు అయిన జన్మేజేయుడు తన తండ్రిని చంపిన పాములపై పగ తీర్చుకోవడానికి సర్పయాగం చేసినాడు, సర్ప జాతి పితామహుడు ఆ సర్పయాగం ఆపడానికి వాసుకి కోరిక మేరకు వనదుర్గ భవాని స్వయంభుగా వెలసిన మంజీరా (గరుడ గంగా) నదిని అమ్మవారి పాదాలతో సృషించగా ఏడుపాయలుగా చీలి యాగం నుండి వచ్చి అగ్ని జ్వాలలను చల్లార్చి సర్ప జాతి వినాశనం కాకుండా కాపాడినది. ఈనాటికి ఇక్కడ గృహాలల్లో తవ్వినప్పుడు గతంలో యాగం చేసిన బూడిద (భస్మం) లభ్యం అవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. కార్తీకమాసంలో లక్ష దీపారాధన మరియు మాఘ అమావాస్య రోజు మగ స్నానాలు భక్తులు చేస్తుంటారు, మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జాతర జరుగుతుంది.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**వెల్దుర్తి,ఫిబ్రవరి 13, (సిరి న్యూస్)** వెల్దుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం జరిగింది. అధికారులుగా.విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు, పరిపాలనా నైపుణ్యాలను వెలికితీసేలా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు చూపిన ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా యస్. రేశ్వంత్, కలెక్టర్ గా ఆర్. లిప్సిక, ఆర్ జె డి గా ఏ. హశ్విత, మండల విద్యాశాఖ అధికారి జె. శ్రీలేఖ, డి. ఇ. ఓ. గా. యన్. రుచిత మరియు ఉపాధ్యాయులుగా సుస్మిత, అక్షయ, పల్లవి, సాయి ప్రదీప్, విజ్ఞసాయి,మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంకటస్వామి నరసింహారెడ్డి, చార్లెస్, జయసుధ,పద్మజ, అమూల్య, రాధిక,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రెండు చోట్ల హాంగ్‌కే అవకాశాలు

**పటాన్ చెరు, పిబ్రవరి 13, (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండల పరిధిలోని రెండు మున్సిపాలిటీలలో ఈ రోజు జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో ఏ పార్టీ కీ కూడా స్పష్టమైన మెజారిటీ రాలేదు. దదీంతో రెండు చోట్ల హాంగ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇస్నాపూర్ ఇండిపెండెంట్లో కీలకం ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ఇండిపెండెట్లు కీలకంగా మారారు. 26 వార్డుల్లో బి ఆర్ ఎస్-12, కాంగ్రెస్-10 వార్డులు కైవసం చేసుకోగా.. మరో నాలుగు స్థానాల్లో ఇండిపెండెంట్లు విజయం సాధించారు. అయితే వీరిలో ఇద్దరు అభ్యర్థులు బీఆర్ఎస్ రెబల్స్ ఉన్నారు. మరో ఇద్దరు స్వతంత్రులుగా బరిలో దిగారు. మరి వీరు బీఆర్ఎస్ కు మద్దతిస్తారా.. లేక అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతారా అన్నది 16 న తేలనుంది

**ఇంద్రేశం లో...**

ఇంద్రేశం మున్సిపాలిటీలో సైతం హంగ్ ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఇంద్రేశం లో 18 వార్డుల్లో బి ఆర్ ఎస్ 9, కాంగ్రెస్ 6, బి జె పి 2, ఇతరులు 1 వార్డులో గెలిచారు. ఇక్కడ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటక పోవడంతో హంగ్ నెలకొంది. దీంతో పీఠం ఎవరికి దక్కుతుందోనన్న ఆసక్తిగా నెలకొంది. ఇప్పటికే క్యాంప్ రాజకీయాలు కూడా స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది.

**లాటరీ లో గెలుపొందిన ఇండి పెండెంట్ అభ్యర్థి**

ఇంద్రేశం మున్సిపాలిటీ ఫలితాలు ఉత్కంఠ భరితంగా మారాయి. మొత్తం 18 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 6, స్వతంత్రులు 2 స్థానాలు దక్కించుకున్నారు. ముఖ్యంగా 2వ వార్డులో టై కావడంతో అధికారులు టాస్ వేయగా, స్వతంత్ర అభ్యర్థి సార లావణ్య విజయం సాధించారు. మ్యాజిక్ ఫిగర్ (10)కు ఒక్క సీటు దూరంలో బీఆర్ఎస్ ఆగిపోవడంతో, ఛైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు స్వతంత్రుల నిర్ణయంపైనే ఆధారపడి ఉంది

**4 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు**

ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో స్వల్ప ఓట్ల తేడాతో విజయం నమోదైంది. 3వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కంజర్ల శ్రీవాణి 4 ఓట్ల తేడాతో తన సమీప ప్రత్యర్థిపై గెలుపొందారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వెంటనే లెక్కింపు కేంద్రం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు మొదలుపెట్టారు.

# సామర్థ్యాల వారీగా బోధించాలి



**అమీన్ పూర్, పిబ్రవరి 13, (సిరి న్యూస్) :** ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రోజు వారీగా సామర్థ్యాల వారీగా బోధించాలని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ నోడల్ టీం అధికారి రామ కృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆయన ఆధ్వర్యం లోని తనిఖీ బృందం సభ్యులు అమీన్ పూర్ మండల పరిధి లని నర్రే గూడా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో తనిఖీ లు చేపట్టారు. స్కూల్ హెడ్ మాస్టర్ ఎన్ జానకీ, అసిస్టెంట్ టీచర్ కృష్ణం రాజు, ల నుండి స్కూల్ కి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్లో రికార్డుల రిజిస్టర్ల నిర్వహణ పట్ల వారు తమ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో సభ్యులు దండు జ్యోతి, పౌలు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్లలో ఉండకుంటే డబుల్ బెడ్‌రూం రద్దు చేస్తాం



- అర్హులైన ఇతరులకు కేటాయిస్తాం
- హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి.గౌతమ్ స్పష్టీకరణ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13(సిరిన్యూస్) :** డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించక పోతే, వాటి కేటాయింపు ను రద్దు చేసి అర్హులైన ఇతరులకు మంజూరు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ స్పష్టం చేశారు. వివిధ దశల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పఠాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు డబల్ బెడ్ రూమ్ కాలనీ లను సందర్శించి, పనుల పురోగతిని సమీక్షంచారు. హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కూమార్, సంగారెడ్డి ప్రాజెక్టు డైరక్టర్ సి. చలపతి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి.నర్సయ్య తదితరులతో కలిసి కర్దనూరు, పోచారం, అమీన్ పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆయా కాలనీల్లోని స్థితి గతులను తెలుసుకున్నారు. తొలుత కర్దనూనూర్ లో సుమారు 9 ఎకరాల విస్తీర్ణం లో దాదాపు రూ.140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాలనీ లోని పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇక్కడ ప్రధానంగా మౌలిక వసతుల పనులు మాత్రమే మిగిలి ఉన్నందున, వాటన్నిటిని పూర్తి చేసి, వచ్చే నెలలో లబ్ధిదారులకు కేటాయించేలా చూడాలన్నారు. శంకరపల్లి ప్రధాన రహదారిలో, అవుటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ కాలనీ మంచి ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని,కాలనీలో మెరుగైన వసతులతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. మొదటి ఫేస్ లో పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన 540 ఇండ్ల కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్ధిదారులే నివసిస్తున్నారా, లేదా అన్న అంశం పై సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇక్కడ చాలామంది నివసించటం లేదని, వారు రాకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేస్తూ, ఇకపై ఆకస్మికంగా తనిఖీ లు చేస్తామన్నారు. స్థానికులతో మాట్లాడుతూ, వెల్ఫేర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకుని, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించుకోవడం పట్ల అభినందించారు. ఆయ బ్లాక్ లో ఏ ఫ్లాట్ లో ఎవరు ఉంటున్నారన్న లిస్టును కూడా ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసిస్తూ,ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇండ్లలో నివసించకుండా కేవలం తాళాలు వేసుకుని, లేదా అద్దెకు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడితే కఠింగా వ్యవహరించనున్నామని ఎండి గౌతం పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బల్డింగ్ అసోసియేషన్ వారు సభ్యులందరికీ గట్టిగా చెప్పాలని, ఇప్పటికే ఈ కాలనీల్లో నివసించని వారి వివరాలను తెలుసుకున్నామని, ఇకపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, ఇండ్లలో ఉండని వారికి ఇండ్లను రద్దు చేస్తామని అన్నారు. అనంతరం పోచారంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 720 ఇండ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ పనులన్నీ వచ్చే నెలలో పూర్తి కానున్న నేపథ్యంలో, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్, కమ్యూనిటీహాల్ వంటివి కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు. పిమ్మట అమీన్ పూర్ లో ప్రాంతంలో ఇప్పటకే లబ్ధిదారులకు కేటాయించినడబుల్ బెడ్ రూం కాలనీలో విస్తృతంగా పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులపై సమీక్షించారు. ముఖ్యంగా ఎంతో సుందరంగా, ప్రతి వీధిలోను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పచ్చని మొక్కలు, పాఠశాల వంటివి ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా అనేక మంది ఇక్కడ నివాసముండకుండా వేరే చోట ఉంటున్నారంటూ స్థానికులు చెప్పారు. దీనిపై స్పందిస్తూ, ఇండ్ల కేటాయించిన వారికి ఇక్కడి నివాసం ఉండటానికి ఇష్టపడకపోతే, రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర పేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రామేశ్వరం బండ లోని జెఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# సతులను గెలిపించుకున్న పతులు



**గుమ్మడిదల ఫిబ్రవరి 13 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీలో జరిగిన తాజా ఎన్నికల్లో మొదటి మరియు రెండో వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. జనరల్ మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో భార్యలను బరిలోకి దింపిన భర్తల కృషి ఫలించి గెలుపు సాధించడం విశేషంగా నిలిచింది. మొదటి వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ కింద ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సతీమణి చిమ్ముల సంధ్యను అభ్యర్థిగా నిలబెట్టారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు విస్తృత ప్రచారం నిర్వహించి మద్దతుదారులను సమీకరించారు. చివరకు శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో సంధ్య ఆశించిన స్థాయిలో భారీ మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా రెండో వార్డు ఓసీ జనరల్ మహిళా రిజర్వేషన్ కింద ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, గుమ్మడిదల రెడ్డి సంఘం అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి తన భార్య పద్మను పోటీలో నిలబెట్టారు. గట్టి పోటీ నెలకొన్న ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థిపై పద్మ విజయం సాధించారు. 12వ వార్డు బిసి మహిళ రిజర్వేషన్ కావడంతో గతంలో ఈ వార్డులో వార్డు మెంబర్ గా పనిచేసిన ఆకుల సత్యనారాయణ భార్య ఆకుల మాధవి విజయం సాధించారు. నామినేషన్ పర్వం మొదలైన నాటి నుండి వార్డులో తన వార్డు ప్రజలకు తన భార్య మాధవిని గెలిపించాలని కోరడం జరిగింది. మొత్తానికి సతుల గెలుపు కోసం పతులు అహర్నిశలు శ్రమించి సాధించిన విజయంగా ఈ ఫలితాలు నిలిచాయి.





# పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం





**సదాశివపేట. ఫిబ్రవరి 13. (సిరి న్యూస్) :**సాధారణ ఎన్నికల్లో భాగంగా సదాశివపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకోవడం జరిగింది. పేటలోని 26 వార్డులకు కాంగ్రెస్ 16 వార్డులు గెలుచుకోగా, బిఆర్ఎస్ 8, బిజెపి 1, స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. అనంతరం గెలిచిన అభ్యర్థులు వార్డులలో విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. గెలిచిన అభ్యర్థులు వార్డులోని ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ, ర్యాలీ నిర్వహిస్తూ ఆట పాటలతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

## గుమ్మడిదల మున్సిపాలిటీపై బీఆర్ఎస్ పట్టు

- **22 వార్డుల్లో 15 బిఆర్ఎస్, 4 కాంగ్రెస్, 2 బీజేపీ, 1 స్వతంత్ర అభ్యర్థి**
- **ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసిన ప్రజలు**





**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 ( సిరి న్యూస్) :** నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని చాటుకుంది. మొత్తం 22 వార్డులతో కూడిన ఈ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ 15 వార్డులను గెలుచుకుని మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 4 వార్డులు, భారతీయ జనతా పార్టీ 2 వార్డులు సాధించగా, ఒక వార్డు స్వతంత్ర అభ్యర్థి ఖాతాలో పడింది. ఎన్నికల ఫలితాల కోసం అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఫలితాలు వెలువడే వరకు కౌంటింగ్ కేంద్రం వద్ద ఎవరు గెలుపొందుతారని టెన్షన్ వాతావరణం కనిపించింది. ఓట్ల లెక్కింపు గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఎన్నికల అధికారులు పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు.

### మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు వీరే

గుమ్మడిదల మున్సిపాలిటీలో 1 వ వార్డు(బి ఆర్ ఎస్) చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, 2వ వార్డు (బిఆర్ఎస్ ) పద్మ వెంకట్ రామ్ రెడ్డి,3 వ వార్డు (బిఆర్ఎస్) అభీషేట్టి రాజశేఖర్, 4 వ వార్డు (కాంగ్రెస్ ) గోకర నిర్మల, 5వ వార్డు (బిఆర్ఎస్)మురళి, 6వ వార్డు (బిఆర్ఎస) తుపాకుల రాజు,7వ వార్డు ( బిఆర్ఎస్) కిషన్,8 వ వార్డు (బిఆర్ఏస్) సంజయ్ రెడ్డి, 9 వ వార్డు (బిఆర్ఎస్) టీ. సోనీ శేఖర్ రెడ్డి, 10 వ వార్డు (బిఆర్ఎస్ )షేక్ గౌసియా హుస్సేన్, 11 వ వార్డు (బిఆర్ఎస్) కుమార్ గౌడ్, 12 వ వార్డు (బిఆర్ఎస్) ఆకుల మాధవి సత్యనారాయణ, 13 వ వార్డు (కాంగ్రెస్) మూడు చింతల నారాయణ రెడ్డి, 14 వ వార్డు (ఇండిపెండెంట్) కత్తుల రమేష్, 15వ (బిఆర్ఎస్) పొన్నాల ప్రేమిల సంజీవ రెడ్డి, 16వ వార్డు (కాంగ్రెస్) సద్ది జైపాల్ రెడ్డి, 17 వ వార్డు (బిఆర్ఎస్ ఎస్) కుమార్ గౌడ్, 18వ వార్డు (బీజేపీ) రాజిరెడ్డి,19 వ వార్డు (కాంగ్రెస్ ) వరలక్ష్మి, 20 వ వార్డు (బీజేపీ) జి. విజయ్ లక్ష్మి, 21 వ వార్డు (బిఆర్ఎస్) చక్రపాణి, 22 వ వార్డు (బిఆర్ఎస్) ఎస్. స్వప్న కుమార్ యాదవ్ గెలుపొందడం జరిగింది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.